
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 337 | ఆదివారం 26 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-








# అధికార యంత్రాంగం అప్రమత్తం

**అమరావతి**

మొంథా తుపాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతోపాటు ఉన్నతాధికారులందరూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేసేలా సన్నద్ధం

- మిగతా 2లో




**తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి**

**మొంథా తుపాన్ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది.**

**"రాష్ట్రవ్యాప్తంగా 27 వేల సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశాం**

**విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి**

**జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశాం**

**రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, 757 క్రేన్లు అందుబాటులో ఉంచాం**



# తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు..

**సమాజానికి ప్రమాదకరంగా 'బ్లూ బ్యాచ్': మంత్రి లోకేశ్**

**తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని**

**పక్క రాష్ట్రంలోని ఓ గురుకుల పాఠశాలలో 2023 నాటి పరిస్థితికి సంబంధించిన వీడియోను తాజాగా అరకులో జరిగినట్లు ఒక కథనం రాశారు.**

**తరచూ నేరాలకు పాల్పడేవారిని 'హ్యాబిట్యువల్ అఫెండర్స్' అంటారు**



**అమరావతి**

ఫేక్ ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతూ, తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేశ్ పోలీసులను ఆదేశించారు. తప్పుడు ప్రచారం ఆధారంగా రాజకీయం చేద్దామనుకుంటున్న 'బ్లూ బ్యాచ్' సమాజానికి ప్రమాదకరంగా మారిందని ధ్వజమెత్తారు. పక్క రాష్ట్రంలోని ఓ గురుకుల పాఠశాలలో 2023 నాటి పరిస్థితికి సంబంధించిన వీడియోను తాజాగా అరకులో జరిగినట్లు ఒక కథనం రాశారన్నారు. దీన్ని వైకాపా అనుబంధ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే వార్త, వీడియోపై రాష్ట్ర ప్రభుత్వం తరపున గతంలో 'ఫ్యాక్ట్ చెక్'లో సంపూర్ణ వివరాలతో సమాచారం అందించినట్లు చెప్పారు. అయినా మళ్లీ అదే వీడియోతో తాజాగా తప్పుడు ప్రచారం ప్రారంభించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ నేరాలకు పాల్పడేవారిని 'హ్యాబిట్యువల్ అఫెండర్స్' అంటారని గుర్తుచేశారు. అందుకే అది ఒక రాజకీయ పార్టీనా 'హ్యాబిట్యువల్ అఫెండర్స్' ముఠానా అనే అనుమానం వస్తుందని దుయ్యబట్టారు. ఈ అసత్య ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మవద్దని విజప్తి చేశారు.

# 'మొంథా' తుపాను ముప్పు నివారణ చర్యలు ముందస్తుగా చేపట్టాలి

**అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని**

**రాష్ట్ర హోమ్ మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత**



**అమరావతి, అక్టోబర్ 26:**

ఏపీకి 'మొంథా' తుపాను ముప్పు నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోమ్ మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ఆదివారం తాడేపల్లి లోని విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఆమె సమావేశమై ముందస్తు ఏర్పాటు చర్యలను సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం తీవ్ర తుపాను మారి 27, 28 మరియు 29 వ తేదీ లలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర గాలులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి కష్టాలు కలుగకుండా తగు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని ఆదేశించారు. తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు సముద్రం పైకి వేటకు వెళ్లకుండా చూడాలని ఆదేశించారు.

- మిగతా 2లో

# మొంథా'తో అప్రమత్తంగా ఉండండి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అంకుశం ప్రతినిధిఅమరావతి : అక్టోబర్ 26**



ముంచుకొస్తున్న మొంథా తుఫాన్ ను దృష్టిలో పెట్టుకుని బీసీ హాస్టళ్ల వార్డెన్లు, ఎంజేపీ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మొంథా తుఫాన్ మంగళవారం అర్ధరాత్రి తీరం దాటనున్న నేపథ్యంలో వార్డెన్లు, ప్రిన్సిపాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, ప్రిన్సిపాళ్లు 24 గంటలూ హాస్టళ్లలో ఉండాలని, విద్యార్థులతో కలిసి రాత్రి నిద్ర చేయాలని ఆదేశించారు. మారిన వాతావరణం నేపథ్యంలో విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలని స్పష్టంచేశారు. బయట ఆహారాలను హాస్టళ్లలోకి అనుమతించొద్దన్నారు. తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ కోతలు ఉండే అవకాశముందని, ఇన్వర్టర్లను పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. టార్చిలైట్లు, క్యాండిల్స్, అగ్గిపెట్టెలను పెద్ద మొత్తంలో ముందు జాగ్రత్తగా సమకూర్చుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ల ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే సమీపంలో ఉన్న పీహెచ్సీ వైద్యులతో వైద్య సేవలందించాలన్నారు. హాస్టళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేయాలని స్పష్టంచేశారు.

# అధికార యంత్రాంగం అప్రమత్తం

-మొదటిపేజీ తరువాయి

చేశామని చెప్పారు. జిల్లాలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచి.. ప్రత్యేక అధికారులను నియమించామని వివరించారు. విద్యుత్, తాగునీరు, రవాణా సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే వర్షం తీవ్రత, తుపాన్ ప్రభావానికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా ప్రజలకు పంపడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు సూచించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి.. అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి మొంథా తుఫాన్‌గా మారే అవకాశం ఉందని అమరావతిలోని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. అలాగే బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. తుపాన్ కారణంగా సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలకు ప్రత్యేక అధికారులను ఇప్పటికే ప్రభుత్వం నియమించింది. ఇక అక్టోబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవులను రద్దు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తుపాన్ కారణంగా ఎవరికి ఎటువంటి సమస్య ఎదురైనా.. సహాయం కోసం కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ప్రజలకు ప్రభుత్వం సూచించింది. మూడు రోజుల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తీర ప్రాంత ప్రజలను ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.

కార్తీక మాసం.. సముద్ర స్నానం..

కార్తీక మాసం నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో సముద్ర స్నానాలు ఆచరిస్తారు. ఈ తుపాన్ ప్రభావం కారణంగా.. సముద్రంలో అలల తీవ్రత అధికంగా ఉంటుంది. దాంతో ప్రమాదం పొంచి ఉందని.. సముద్ర స్నానాలు చేయవద్దని ప్రజలకు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

మొంథా తుఫాన్.. కంట్రోల్ రూమ్ నెంబర్లు ఇవే

కోస్తా జిల్లాలను మొంథా తుఫాన్ అతలాకుతలం చేయనుందని ఇప్పటికే రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ తుఫాన్ కారణంగా సముద్రం అల్లకల్లోలంగా మారనుందని.. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ల వద్దని హెచ్చరించింది. అవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించింది. అలాగే విపత్తుల నిర్వహణ సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం.. గడిచిన 6 గంటల్లో గంటకు 5 కి. మీ వేగంతో కదులుతొందని తెలిపారు. మరో 12 గంటల్లో నైరుతి, పశ్చిమ - మధ్య బంగాళాఖాతంలో ఇది తుఫానుగా బలపడుతుందని చెప్పారు. మంగళవారం ఉదయానికి ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతానికి చెన్నైకి 770 కి. మీ, విశాఖపట్నానికి 820 కి. మీ, కాకినాడకి 810 కి. మీ దూరంలో కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. రేపు అంటే సోమవారం కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పు గోదావరి జిల్లాలతోపాటు ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. ఎల్లుండి నుంచి అంటే.. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్ష ప్రభావంతో.. బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని.. ఇంట్లోనే సురక్షితంగా ఉండాలంటూ ప్రజలకు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

కంట్రోల్ రూమ్ నెంబర్లు ఇవే..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ నెంబర్లు: 112, 1070, 1800 425 0101
శ్రీకాకుళం: 08942-240557
విజయనగరం: 08922-236947
విశాఖపట్నం: 0891-2590102/100
అనకాపల్లి: 089242-22888
కాకినాడ: 0884-2356801
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ: 08856-293104
పశ్చిమ గోదావరి: 08816-299181
కృష్ణ: 08672- 252572
బాపట్ల: 08643-220226
ప్రకాశం: 9849764896
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు: 0861-2331261, 7995576699 తిరుపతి: 0877- 2236007

# కాంగ్రెస్‌లో కుర్చీలాట!

**మంచిర్యాల :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలో వర్గపోరుతో సతమతమవుతున్న ఆ పార్టీకి కాంగ్రెస్ జిల్లా కమిటీ(డీసీసీ) అధ్యక్ష పదవుల ఎంపిక కొత్త తలనొప్పిగా మారనున్నది. మంచిర్యాల జిల్లాలో 29 మంది, నిర్మల్ జిల్లాలో 17 మంది, ఆసిఫాబాద్ జిల్లాలో 32 మంది, ఆదిలాబాద్ జిల్లాలో 12మంది డీసీసీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికార పార్టీలో డీసీసీ పదవికి గతంలో ఎన్నడూ లేనంతగా పోటీ పెరిగిన నేపథ్యంలో ఎమ్మెల్యేలు సైతం రంగ ప్రవేశం చేశారు. ఎవరికి వారు తమ వర్గానికి చెందిన నాయకుడికి అధ్యక్ష పదవి వచ్చేందుకు పట్టుబిగిస్తున్నారు. ఇటీవల అన్ని జిల్లాల్లో ఏఐసీసీ అబ్జర్వర్ల కమిటీలు పర్యటించాయి. మూడు రోజుల పాటు స్థానికంగా ఉండి పార్టీకి చెందిన ముఖ్య నాయకుల అభిప్రాయాలు సేకరించడంతో పాటు డీసీసీ రేసులో ఉన్న నాయకులను ప్రత్యక్షంగా కలిసి వారితో మాట్లాడారు. ఈ మేరకు కొన్ని పేర్లను ఫైనల్ చేసి సీల్డ్ కవర్‌లలో ఏఐసీసీకి అందజేయనున్నారు. దీంతో డీసీసీ పదవులు ఎవరిని వరిస్తాయన్నది 'హస్తం'లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

పట్టు బిగిస్తున్న నేతలు..

పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల నియామకం చేపట్టనున్నది. దీంతో పార్టీ కోసం కష్టపడిన నాయకులు, అ సెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో పదవులు ఆశించి భంగపడిన నాయకులు దరఖాస్తులు చేసుకున్నారు. ఎవరికి వారు అధ్య క్ష పదవి తమకే వస్తుందన్న ధీమాతో ఉన్నా రు. దీంతో స్థానిక రాజకీయ ముఖ చిత్రం ఒక్కసారిగా మారిపోయింది. మంచిర్యాల జిల్లాలో మంత్రి వివేక్, ఎమ్మెల్యే పీఎస్ఆర్ వర్గాల మధ్య డీసీసీ ఎంపిక కోసం పోటీ నెలకొంది. పీఎస్ఆర్ చెన్నూర్‌కు చెందిన తన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉంటున్న నాయకుడికి డీసీసీ ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నారు. మంత్రి వివేక్ మాత్రం క్యాతన్‌పల్లికి చెందిన తన అనుచరుడు లేదా మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ సీనియర్ నాయకుడికి డీసీసీ కట్టబెట్టాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే పీఎస్ఆర్ సతీమణి సురేఖ ప్రస్తుత డీసీసీగా ఉన్న నేపథ్యంలో ఆయన వర్గానికి చెందిన నాయకుడికే పదవి ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తుంది. పైగా ఆయన ఆరోగ్యం బాగోలేకపోవడం, మంత్రి పదవి కూడా ఇవ్వనందున ఈసారైనా పీఎస్ఆర్ వర్గానికి ప్రియార్టీ దక్కాల్సిందే అంటూ ఆయన వర్గం నాయకులు పట్టుబడుతున్నారు. అసలు డీసీసీ సురేఖనే కొనసాగిస్తే బాగుంటుందని సైతం చెప్పుకుంటున్నారు. కానీ మంత్రి స్థాయిలో ఒత్తిడి మేరకు ఆయన వర్గానికి చెందిన నాయకులకే పదవి వచ్చే అవకాశాలున్నాయన్న ప్రచారం స్థానికంగా జరుగుతున్నది.



**ఆదిలాబాద్‌లో ఎవరికివారుగా ప్రయత్నాలు**

ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి డీసీసీ పదవి కోసం కాచుకొని కూర్చున్నారన్న చర్చ ఎప్పటి నుంచో జరుగుతుంది. కాగా ఆయనతో పాటు ఆదిలాబాద్ నుంచి పార్టీ సీనియర్ నాయకుడు కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచ శ్రీకాంత్‌రెడ్డి సైతం రేసులో ఉన్నారు. మాజీ ఎంపీ సోయం బాపురావుతో పాటు, ఒకప్పుడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నరేశ్ జాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి కూడా పోటీలో ఉన్నారు. కాగా, పార్టీ కోసం ముందు నుంచి కష్టపడుతున్న వారికే అవకాశం ఇస్తామని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ చెప్పారు. దీంతో బోరంచ శ్రీకాంత్‌రెడ్డి లేదా నరేశ్‌జాదవ్‌లకే పదవి దక్కచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నాయకులు ఎవరికి వారు పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

**ఆసిఫాబాద్‌లో ఐదేళ్లుగా పార్టీలో ఉన్నవారికే..!**

ఆసిఫాబాద్ జిల్లాలో తిర్యాణికి చెందిన అనిల్ గౌడ్, ఆసిఫాబాద్‌కు చెందిన బాలేశ్వర్‌గౌడ్, మసాదే చరన్, వసంత్‌ఖుమార్, రెబ్బెనకు చెందిన దుర్గం సోమయ్య, చెన్న సోమశేఖర్, జైనూర్ ఏఎంపీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రేసులో ఉన్నారు. కాగా, ప్రస్తుత డీసీసీ విశ్వప్రసాద్‌రావుకే మరోసారి అవకాశం ఇవ్వాలనే డిమాండ్ ఇక్కడ వినిపిస్తున్నది. కొత్తగా చాన్స్ ఇవ్వాల్సి వస్తే ఆ పదవికి వారు ఏ మేరకు న్యాయం చేస్తారన్న ఆలోచన అధిష్టానం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరుకుంటున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి శ్యామ్‌నాయక్‌కు డీసీసీ బాధ్యతలు అప్పగించాలని ఓ వర్గం కోరుకున్నప్పటికీ జిల్లా పార్టీలో ఐదేళ్లుగా ఉన్న వారికే అవకాశం ఇవ్వాలనే నిబంధనతో ఆయన్ని పక్కనే పెట్టే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**నిర్మల్‌లో ఎవరికో..**

నిర్మల్ జిల్లాలో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, సారంగాపూర్ మాజీ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఖానాపూర్‌కు చెందిన దయానంద్, భైంసా పట్టణానికి ఆనందరావు పటేల్‌ల పేర్లు డీసీసీ రేసులో ప్రధానంగా వినిపిస్తున్నాయి. ముందు నుంచి జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీహరిరావుకే డీసీసీ ఇవ్వాలనే డిమాండ్ స్థానికంగా వినిపిస్తున్నది. ఆయన నిర్మల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నేపథ్యంలో పార్టీలో సీనియర్లుగా ఉన్న వేరే నాయకులకు అవకాశం ఇవ్వాలన్న వాదన సైతం తెరపైకి వచ్చింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకే ఈ బాధ్యతలు సైతం అప్పగించాలని ఓ వర్గం కోరుకుంటుంది.

**ఎవరిని వరించేనో..**

తీవ్రమై పోటీ నేపథ్యంలో డీసీసీ అధ్యక్ష పదవులు ఎవరిని వరిస్తాయోనన్న ఉత్కంఠ నెలకొంది. ఓ వర్గానికి చెందిన నాయకుడికి ఇస్తే, మరో వర్గానికి దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ మేరకు కాం గ్రెస్ పార్టీ ఎలా ముందుకు వెళ్తుందన్నది ఆసక్తిగా మా రింది. పదవి ఆశించి భంగపడిన నేతలను బుజ్జగిం చడంపై పార్టీ దృష్టిసారించనున్నట్లు

# ఓటమి భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలు

**తెలంగాణ రక్షణ సమితి ( డెమోక్రటిక్ ) నాయకుల ఆరోపణ**

**కోల్ :** ఓటమి భయంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అప్రజాస్వామిక పద్ధతిలోనైనా గెలవాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందనీ, అందులో భాగంగానే తెలంగాణ రక్షణ సమితి (డెమొక్రటిక్) అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురి చేశారని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తోడేటి శంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు డా, వాసంపల్లి ఆనందబాబు ఆరోపించారు. ఈమేరకు ఆదివారం గోదావరిఖనిలో విలేకరులతో మాట్లాడారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అనేక కుట్రలకు తెరలేపుతుందనీ, అధికారంను దుర్వినియోగం చేస్తూ ప్రత్యర్థులను తప్పించేందుకు తప్పుడు మార్గాలను ఎంచుకుం టుందని ఆరోపించారు. ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కొనలేక ప్రజల చేతిలో చిత్తుగా ఓడిపోతారని గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వం నీచ రాజకీయాలకు పాల్పడటం శోచనీయమన్నారు. టీఆర్ఎస్ డెమొక్రటిక్ అభ్యర్థిగా దళిత మాదిగ సామాజిక వర్గంకు చెందిన కంచర్ల మంజూషను పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ అభ్యర్థిగా నిలబెడితే ప్రభుత్వం దురుద్దేశంతో నామినేషన్ తిరస్కరణ అయ్యేలా కుట్రలకు పాల్పడిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా అమలు చేయలేదనీ, దీనితో ప్రజలు తప్పకుండా కాంగ్రెస్ ను ఓడిస్తారన్న నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఈదునూరి నర్సింగ్, తోడేటి స్వరూప, కనుకుంట్ల రమేశ్, జయపాల్ గౌడ్, నీలం భిక్షపతి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## 'మొంథా' తుపాను ముప్పు నివారణ చర్యలు ముందస్తుగా చేపట్టాలి

-మొదటిపేజీ తరువాయి

లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. శాఖలు వారిగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఆమె సమీక్షిస్తున్నారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా వాయుగుండం గమనాన్ని, దాని తీవ్రతను, ప్రభావిత జిల్లాలు, ప్రాంతాల వివరాలను మంత్రికి వివరిస్తున్నారు. స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్, డి ఐ జి పక్క పోలీస్, ఎన్డీఆర్ఎఫ్ అధికారులతో పాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## తుపాను జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించండి

**- ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకూడదు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**అంకుశం ప్రతినిధి విజయవాడ అక్టోబర్ 26** మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా మండల స్థాయిలో విపత్తు స్పందన బృందాలతో పాటు గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా సిబ్బంది పటిష్ట సమన్వయంతో, ముందు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ.. ఆర్‌డీవోలతో పాటు రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పౌర సరఫరాలు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణా నదితో పాటు వాగులు వంకల్లో నీటి ప్రవాహాలను పర్యవేక్షిస్తూ.. అటువైపు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. వర్షాలు, గాలుల సమయంలో ప్రయాణాలు చేయకుండా అవగాహన కల్పించాలని.. పశువులను చెట్ల కింద, స్తంభాలతో కట్టకుండా చూడాలని పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వైద్య సంరక్షణ అవసరమైన రోగులు, గర్భిణీలను సమీప ఆసుపత్రుల్లో చేర్చాలని సూచించారు. అధికారులు, సిబ్బంది 24%శ%7 పాటు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని.. ఏదైనా అత్యవర పరిస్థితి ఉంటే కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454)కు నివేదించాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న భవంతులను గుర్తించి అందులో ఎవరూ ఉండకుండా.. పునరావాస శిబిరాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. చేపల వేటకు నదిలోకి మత్స్యకారులు వెళ్లకుండా ఆయా గ్రామాల ప్రజలకు హెచ్చరికలు జారీచేయాలన్నారు. ఒకవేళ చెట్లు, స్తంభాలు ఎక్కడైనా పడిపోతే వెంటనే తొలగించేందుకు అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముందు జాగ్రత్తగా కొత్త స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విధుల నిర్వహణలో నిబద్ధత, నిరంతర అప్రమత్తతే ప్రజల భద్రతకు భరోసానిస్తుందని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. టీసీలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి తదితరులు పాల్గొన్నారు.

తుపాను కమాండ్ కంట్రోల్ కేంద్రాల ఫోన్ నెంబర్లు

లి కలెక్టర్ కార్యాలయం (91549 70454)విజయవాడ ఆర్డీవో కార్యాలయం: 0866 2574454

లి నందిగామ ఆర్డీవోకార్యాలయం: (78930 53534)తిరువూరు ఆర్డీవో కార్యాలయం: (83098 36215, 08673251235)

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

## పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కర్రు సురేష్

**పెద్దపల్లి :** జిల్లా సబ్ రిజిస్ట్రార్‌ను మోసం చేసి పీఆర్‌టీయూ (టీఎస్) హౌసింగ్ బోర్డు సొసైటీకి చెందిన ఓపెన్ ప్లాట్లను అక్రమంగా బయట వ్యక్తులకు విక్రయించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపించాలని పీఆర్‌టీయూ తెలంగాణ ప్రెసిడెంట్, కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్ డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021లో ఉపాధ్యాయ సంఘ సొసైటీ ఓపెన్ ప్లాట్ల అమ్మకంలో శ్రీపాల్ రెడ్డి బూటకపు తీర్మానాలు చేసి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జాలి మహేందర్ రెడ్డి, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కమలాకరరావు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్రావు సంతకాలను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. బాధ్యతాయుత పదవిలో ఉండి నీచపనులు చేయడం సభ్య సమాజానికి అవమానకరమన్నారు. ఇలాంటి అవినీతిపరులకు చట్టసభల్లో కొనసాగే అర్హతలేదని పేర్కొన్నారు. సంఘ నాయకుల అక్రమాలను ఎండగడుతున్న వారిని క్రమశిక్షణ చర్యల పేరుతో తొలగిస్తూ, అక్రమ నియామకాలతో సంఘ నియమావళిని తుంగలో తొక్కుతున్నారని దుయ్యబట్టారు. 2019 నుంచి సంఘ బైలా, నూతన మేనేజిమెంటు కమిటీ అప్రూవల్ కాలేదని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనధికార వ్యక్తులుగానే పరిగణించబడతారని స్పష్టం చేశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అసమర్థత, అవగాహనలోపం, తీవ్ర నిర్లక్ష్యం వలన సంఘ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం రద్దయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమాలపై కమిషనర్ అండ్ ఐజీ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకి, జీఏడీకి ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. ఒంటెద్దు పోకడలతో వెళుతూ సంఘానికి నష్టం జరిగేతే, పోరాటాన్ని తీవ్రతరం చేసి త్వరలోనే పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర సంఘం అన్ని జిల్లా శాఖలకు ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర సంఘాన్ని స్వాధీనం చేసుకుటామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు బొంతల సతీష్, బాబు, వంతడుపుల రఘు, సత్యనారాయణ, కుంట రామన్న, మోగురం సుధాకర్, శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమౌళి, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఆడెపు రవి, నాగరాజు, కిష్టయ్య, మల్లేశ్, రామన్న, ఓదెలు, సతీష్ కుమార్, అరుణ్, కేశవ్, కృష్ణ, రవి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## 38 బడులకు ఫైవ్‌స్టార్ రేటింగ్

**కమ్మర్‌పల్లి:** స్వచ్ఛతకు పెద్దపీట వేసేందుకు కేంద్రప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచి అవగాహన కా ర్యక్రమాలను ప్రోత్సహి స్తోంది. ఈక్రమంలో స్వచ్ఛతలో మెరుగ్గా ఉండే బడులకు 'స్వచ్ఛ ఏవమ్ హరి త విద్యాలయ రేటింగ్(ఎస్‌హెచ్‌వీఆర్)' పేరుతో ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమాన్ని ఇటీవల ప్రారంభించింది. ప్రస్తుత విద్యా సంవత్సరం జిల్లా లోని సుమారు 1812 ప్రభుత్వ, ప్రయివేటు బడులు ఆన్‌లైన్ ప్రక్రియలో పాల్గొనగా, 38 పాఠశాలలు ఫైవ్‌స్టార్ రేటింగ్ సాధించాయి. స్వచ్ఛతకు సంబంధించిన ఆరు అంశాలను పరిగణనలోకి తీసుకుని అందులోనుంచి 60 ప్రశ్నలను ఆన్‌లైన్ ప్రక్రియలో ప్రశ్నించారు. ప్రభుత్వ, ప్రయివేట్ బడుల హెచ్‌ఎంలు తాగునీరు, మరుగుదొడ్లు, చేతు ల శుభ్రత, బడి ఆవరణ శుభ్రత నిర్వహణ, ప్రవర్తన మార్పు, మంచి అలవాట్లు, విద్యార్థుల నడవడిక, ఎకో క్లబ్ ఏర్పాటు లాంటి ఆరు విభాగాల్లోని 60 ప్రశ్నలకు ఆన్‌లైన్ ద్వారా సమాధానాలు సమర్పించారు. ఇందుకు అవసరమైన ఫోటోలు అప్‌లో డ్ చేశారు. వాటిల్లో మెరుగ్గా ఉండే వాటికి మార్కు ల ఆధారంగా కేంద్రం వాటిని

# కర్నూలు బస్ ప్రమాదంలో ప్రాణాలను రక్షించిన ధర్మవరం యువకులను మంత్రి సత్యకుమార్ యాదవ్ సన్మానించారు

- ప్రజల ప్రాణాల కోసం ప్రాణాలను పణంగా పెట్టిన ధర్మవరం యువకులు –"మీ సేవా తపన సమాజానికి ఆదర్శం"
- "మీ వంటి యువతే దేశం భవిష్యత్తు"
- మంత్రి సత్యకుమార్ యాదవ్





**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 26:** కర్నూలు జిల్లాలో రెండు రోజుల క్రితం చోటు చేసుకున్న ఘోర బస్ ప్రమాదంలో, తక్షణ స్పందనతో పది మందికి పైగా ప్రయాణికులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన ధర్మవరం యువకులు హరీష్ కుమార్, జ్ఞానేంద్ర, వంశీ ల వీరోచిత చర్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఆదివారం మంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం పట్టణంలోని ఈ యువకుల నివాసాలకు వెళ్లి, వారిని కలుసుకుని వారి ధైర్యసాహసాన్ని ప్రశంసిస్తూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్న వేళ, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు లాగి రక్షించిన ఈ యువకుల చర్య మానవత్వానికి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. మన సమాజంలో ఇలాంటి ధైర్యవంతులైన యువకులు ఉండటం గర్వకారణం. ప్రాణాలు ప్రమాదంలో ఉన్నప్పటికీ, వారు చూపిన సేవా మనోభావం ప్రతి యువతకు ఆదర్శం. మానవత్వం ముందు భయాన్ని జయించడం, సేవా తపనతో ముందుకు రావడం అనేది నిజమైన వీరోచిత చర్య అని అన్నారు. ప్రజల కోసం నిర్భయంగా ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడిన ధర్మవరం యువకులు హరీష్ కుమార్, జ్ఞానేంద్ర, వంశీ – మీరు సమాజానికి ప్రేరణ. మీలాంటి యువతే దేశం భవిష్యత్తు. మీ సేవా తపనకు నా హృదయపూర్వక అభినందనలు.

# పేదవాడికి వైద్యం అందించాలన్నదే సీఎం చంద్రన్న లక్ష్యం

- ఎన్టీఆర్ వైద్య సేవలపై ఎవరూ ఆందోళన చెందవద్దులి
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- మొత్తం 9మందికి రూ.9.47లక్షల చెక్కులు అందజేత





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 26:** రాష్ట్రంలో ప్రతి పేదవాడికి వైద్యం అందించాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని అందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ చూపుతూ ముందుకు వెళుతున్నదని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారుఎన్టీఆర్ వైద్య సేవలపై ఎవరూ ఆందోళన చెందవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 9మందికి ఆయా మండలాల నాయకులతో కలిసి రూ.9.47లక్షల చెక్కులు అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదుకుంటున్నారన్నారు. ఎప్పుడైనా పేదలకు ఆరోగ్యపరంగా సాయం చేయాలంటే.. ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలోని లబ్ధిదారులను పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ ద్వారా బిల్లులు మంజూరు చేసి ఆదుకున్నామన్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవలు కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ తో పాటు ప్రభుత్వాసుపత్రుల్లో కొనసాగుతున్నాయని.. కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో కొంత అంతరాయం ఉన్నా.. త్వరలోనే అవికూడా ప్రారంభమవుతాయన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వలన కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. నెట్ వర్క్ ఆసుపత్రులతో చర్చలు జరుగుతున్నాయని రెండు రోజుల్లో సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతి పేదవాడికి వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలతో పాటు అన్ని ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో సౌకర్యాలు పెంచుతున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## అక్టోబరు 31న శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం

**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 26:** టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అక్టోబరు 31వ తేదీ తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్ద శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం ఘనంగా జరుగనుంది. ఈ కార్యక్రమం అక్టోబరు 30 నుండి నవంబరు 1వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండపంలో ఘనంగా నిర్వహించనున్నారు.అక్టోబరు 31వ తేదీ ఉదయం 4.30 గంటలకు అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేల సంఖ్యలో వచ్చే భజన మండలి సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ సప్తగిరీశుని చేరుకుంటారు.

ఇందులో భాగంగా అక్టోబరు 30వ తేదీ తిరుమల ఆస్థాన మండపంలో మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు భజన మండళ్లతో నామ సంకీర్తన, సామూహిక భజన, ధార్మిక సందేశాలు, మహనీయులు మానవాళికి అందించిన ఉపదేశాలు తెలియజేస్తారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. అక్టోబరు 31న మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల వరకు ధార్మిక సందేశాలు, సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నవంబరు 1న ఉదయం 8.30 గంటలకు సామూహిక నామ సంకీర్తన, ఉదయం 9.30 గంటల నుండి స్వామిజీలు ధార్మిక సందేశము ఇవ్వనున్నారు.

పూర్వం ఎందరో మహర్షులు, రాజర్షులు శ్రీ పురందరదాసులు, శ్రీ వ్యాసరాజయతీశ్వరులు, శ్రీమాన్ అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రి పర్వతాన్ని ఎక్కి మరింత పవిత్రమయం చేశారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే తలంపుతో మెట్లోత్సవ కార్యక్రమాన్ని దాస సాహిత్య ప్రాజెక్టు చేపట్టింది. ఇలా సప్తగిరులను అధిరోహించి సప్తగిరీశుని దర్శిస్తే, వారికి సకల అరిష్టములు తొలగి సర్వాభీష్టాలు సిద్ధిస్తాయి.

## ధర్మవరం చేనేత ప్రముఖులు పల్లెం వేణుగోపాల్, పల్లెం కృష్ణ లకు ఘనంగా సన్మానం!



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 26:** ధర్మవరం పట్టణం నేసే పేటకు చెందిన చేనేత ప్రముఖులు పల్లెం వేణుగోపాల్, మరియూ పల్లెం కృష్ణ లను ధర్మవరం మండలం టీడీపీ నాయకులు కునుతూరు వేణుగోపాల్ రెడ్డి యూత్ బృందం ఘనంగా సన్మానించారు. యువత ఆశా జ్యోతి పల్లెం కృష్ణ కు శాలువా కప్పిన అనంతరం ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇటీవల పల్లెం కృష్ణ కు వాణిజ్య రంగంలో యూత్ ఎక్సలెన్స్ అవార్డు హైదరాబాద్ వారిచే అందుకోవడం పట్ల టీడీపీ సీనియర్ నాయకులు మాజీ సమితి ప్రెసిడెంట్ కునుతురు వేణుగోపాల్ రెడ్డి యూత్ హర్షం ప్రకటించారు. పల్లెం వారింట ఇది అపూర్వ విజయం అని ఆయన అన్నారు. లయన్ పల్లెం వేణుగోపాల్ మరియూ టీడీపీ 15 వార్డు చేనేత యువ నాయకులు పల్లెం కృష్ణ లను అభినందించారు.

## కదిరిలో27న ఆర్డీవో కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ


- పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొననున్న జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్
- డివిజన్ నందలి సంబంధిత మండల అధికారులు ఎస్హెచ్ఓలు తప్పనిసరిగా హాజరు కావాలి



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, అక్టోబరు 26:** శ్రీ సత్య సాయి జిల్లాలోని కదిరి పట్టణంలోఈ నెల 27 న కదిరి డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయములో నిర్వహించే ప్రజా సమస్యలు పరిష్కారవేదిక (PGRS) కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తో కలిసి పాల్గొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు కార్యక్రమమునకు డివిజన్ నందలి సంబందిత మండల అధికారులు, మరియు ఎస్హెచ్వోలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి కదిరి డివిజన్ పరిధిలోని ప్రజలు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గారికి సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవచ్చునని, ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లిఅలాగే ప్రతి సోమవారం జిల్లా కేంద్రం పుట్టపర్తి కలెక్టరేట్ నందు జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని, జిల్లా అధికారులు అందరూ కూడా తప్పని సరిగా హాజరు కావాలని అన్నారు. అదేవిధంగా మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి యధావిధిగా విజ్ఞప్తులు స్వీకరిస్తారని చెప్పారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా 'meekosam.ap.gov.in" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## జిల్లా అధికారులు ముందుస్తు జాగ్రత్తలు చేపట్టాలి

- కలెక్టర్ లక్ష్మీశా తో ఫోన్ లో మాట్లాడిన ఎంపీ కేశినేని శివనాథ్
- ప్రజలు అప్రమత్తంగా వుండాలని సూచన
- అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన



**అంకుశం ప్రతినిధి విజయవాడ : అక్టోబర్ 26:** ఆంధ్రప్రదేశ్లో ఈనెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు మొంథా తుఫాన్ కారణంగా ఎన్టీఆర్ జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికలు దృష్టిలో పెట్టుకుని ఎంపీ కేశినేని శివనాథ్ ఆదివారం కలెక్టర్ లక్ష్మీశా తో ఫోన్ లో మాట్లాడారు. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో చేపడుతున్న ముందస్తు చర్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ రావటానికి ముందే ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు సంబంధిత అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి.. అవసరం మేరకు పునరావాస శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని కొండ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని.. గర్భిణీలు, వృద్ధులకు పరిస్థితిని బట్టి ముందే పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పించాలని సూచించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదమున్న ఆవాసాల్లోని ప్రజలకు ముందుజాగ్రత్తగా పునరావాస కేంద్రాల్లో ఉంచి సౌకర్యాలు కల్పించాలన్నారు.. తుఫాన్ నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగానే గ్రామాలు, పట్టణాల్లోని ప్రజలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అలాగే కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజల నదీ తీరాలకు వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కృష్ణానదితో పాటు బుడమేరు, మున్నేరులోని ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో వరద ప్రభావిత మండలాలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పౌర సరఫరాలు, మునిసిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ను మర్యాదపూర్వకంగా కలిసిన తహశీల్దార్ జయలక్ష్మి



**కనిగిరి అక్టోబర్ 26 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం కనిగిరి నూతన తహశీల్దారు గా ఆదివారం ఎన్. విజయలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. కనిగిరి మండలంలో తహశీల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవిశంకర్ ను జిల్లా కలెక్టర్ రాజబాబు శనివారం సస్పెండ్ చేసిన నేపథ్యంలో నూతన తహశీల్దారుగా ఎన్ జయలక్ష్మి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కనిగిరి మండలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని, బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సూచించారు.

## కపిలేశ్వరాలయంలో ముగిసిన శ్రీసుబ్రహ్మణ్యస్వామివారి హెూమం





**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 26:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో నెల రోజుల పాటు జరుగుతున్న హెూమ మహెూత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి హెూమం ఘనంగా ముగిసింది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8 నుండి 11 గంటల వరకు పూజ, హెూమం, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి మహాభిషేకం, కలశాభిషేకం, నివేదన, హారతి నిర్వహించారు.

**అక్టోబర్ 27న శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హెూమం :**

హెూమ మహెూత్సవాల్లో భాగంగా అక్టోబర్ 27వ తేదీ సోమవారం శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హెూమం జరుగనుంది. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి దివ్యకల్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహిస్తారు. గృహస్తులు రూ.500/- చెల్లించి ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరి దంపతులు, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులో పాల్గొన్నారు.

## ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

ఈనెల 28 న జరగాల్సిన ర్యాలీ నవంబర్ 4వ తేదీకి వాయిదా

వైసీపీ నాయకులకు అనంత వెంకటరామిరెడ్డి సూచన






**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 26 :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లేకి తీసుకొని వెళ్లి జనం ను చైతన్యవంతులు చేసి మళ్లీ మన అధికారంలో వచ్చే విధంగా నాయకులు కార్యకర్తలు అందరూ ఐకమత్యంతో కృషి చేయాలని వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారువైఎస్ఆర్సీపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి గ్రామ స్థాయిలో కమిటీల నియామకం చేపడుతున్నట్లు అనంతపురం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని రుద్రంపేట, ఏ.నారాయణపురం, రాజీవ్ కాలనీ, అనంతపురం రూరల్ పంచాయితీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీల నియామకం, ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణపై అనంత దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీల్లో కొత్తగా కమిటీలను నవంబర్ 16వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పంచాయితీకు ఒక అధ్యక్షుడు, నలుగురు ప్రధాన కార్యదర్శులు, నలుగురు కార్యదర్శులు, ఆరుగుగు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉంటారని చెప్పారు. అనుబంధ సంఘాలకు సంబంధించి యువజన, మహిళ, విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలను కూడా పూర్తి చేయాలన్నారు. సోషల్ మీడియాకు సంబంధించి పంచాయితీకు ఇద్దరు ముగ్గురిని ఎంపిక చేయాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల చిత్తశుద్ధి ఉన్న వారిని కమిటీల్లోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. కమిటీలు వేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయితీ పరిధిలో ఉన్న వైసీపీ నాయకులను సమన్వయం చేసుకుని వెళ్లాలని సూచించారు. గ్రామ స్థాయిల్లో సైన్యంలా పని చేసే కమిటీలు ఉండాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలో ఉంటాయని, పార్టీని బలోపేతం చేస్తూనే ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వైఎస్ఆర్సీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామని, కానీ చేసింది చెప్పుకోలేక పోయామన్నారు. ఏడాదిన్నరగా చంద్రబాబు, అధికార పార్టీ నేతలు ప్రచారానికే పరిమితం అవుతున్నారని దుయ్యబట్టారు. వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈనెల 28వ తేదీన నియోజకవర్గ స్థాయిలో జరగాల్సిన ర్యాలీ తుఫాన్ దృష్ట్యా వచ్చే నెల 4వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని, కావున 4వ తేదీ పెద్దఎత్తున ర్యాలీకు హాజరవ్వాలని తెలిపారు.

# అనంతలో 27న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- : మొంథా తుఫాను నేపథ్యంలో బాధితులు తక్షణ సహాయం కోసం మీ కోసం కాల్ సెంటర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు
- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 26 :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.లిఅర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయివి.ఖజా.న్రశీజ.అఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.లిమొంథా తుఫాను నేపథ్యంలో బాధితులు తక్షణ సహాయం కోసం మీ కోసం కాల్ సెంటర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని తెలిపారు.లిఈనెల 27వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :

ఈనెల 27వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వాల్మీకి జయంతి వేడుకలు జరుపుకోవడం నా అదృష్టం..

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు
- వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ
- కళ్యాణదుర్గం పట్టణం కంబదూరు ఆర్ అండ్ బీ రోడ్డు విస్తరణ చేపడతాం..





**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం అక్టోబర్ 26 :**వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని నియోజకవర్గంలో రోడ్డు విస్తరణకు సహకరించిన ప్రజలందరికీ ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబు అన్నారు. రామాయణాన్ని రాసిన మహాకవి, మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన నాటి నుంచి ప్రతి గ్రామంలోను జయంతి వేడుకలను జరుపుకుంటున్నారని అందులో నేడు మీ అందరి సమక్షంలో పాల్గొనడం నా అదృష్టంగా బావిస్తున్నానని, జయంతి వేడుకలతో పాటు నూతన విగ్రహావిష్కరణ చేస్తుండటంతో గ్రామంలో పండుగ వాతావరణం కన్పిస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు.. నేడు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం తూర్పు కోడిపల్లి గ్రామంలో మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ, జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , టీడీపీ సీనియర్ నాయకులకు వాల్మీకి సోదర, సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరూ కలసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, గ్రామాల్లో ఎక్కడా కూడా విద్యార్థులు చదువుకు దూరం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని, గత ఐదేళ్ల పాటు ఎక్కడా కూడా అభివృద్ధి జరగక ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని కూటమి ప్రభుత్వంలో తిరిగి ఆగిన పనులు జరుగుతున్నాయని, కళ్యాణదుర్గం పంచాయతీగా ఏర్పడే నాటికే కంబదూరు రోడ్డు 30 మీటర్లు వెడల్పుతో వదిలారని కానీ నేడు ఆక్రమణలతో నిండిపోయిందని త్వరలోనే రోడ్డు విస్తరణ చేపడతామని, టీ సర్కిల్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు చాలా మంది స్వచ్ఛందంగా అభివృద్ధికి సహకరించి వారి స్థలాలను ఇచ్చారని వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుంచి ఒక్క రోడ్డు కూడా వేయలేదని, టీడీపీ అధికారంలో ఉన్న 2014 నుంచి 2019 వరకు రోడ్ల విస్తరణ, రోడ్లు వేయడం జరిగిందన్నారు.. గత ఐదేళ్లు ఏమాత్రం రోడ్లు వేయకుండా, అభివృద్ధిని ఆటకెక్కించ్చారని అన్నారు.. కళ్యాణదుర్గం పట్టణంలో వాల్మీకి సర్కిల్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాల్మీకి సోదరులను అందరిని కలిపి విగ్రహావిష్కరణ ఎప్పుడు అనేది నిర్ణయిస్తామన్నారు.. జిల్లాలో ఎక్కడా ఎప్పుడు జరగని విధంగా భారీ స్థాయిలో వాల్మీకి విగ్రహావిష్కరణ చేస్తామని తెలిపారు..లిగ్రామానికి చెందిన తలారి వనజ బీటెక్, తలారి హర్షా నర్సింగ్ విద్యార్థులు తండ్రి చనిపోవడంతో తమ చదువులు ఆపేశారని ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో విన్నవించగా ఆరోజే ఇద్దరి చదువుకు, వారికి బట్టలు ఇప్పించి కాలేజ్ లకు ఫీజులు కట్టి ఎమ్మెల్యే గారే చదివిస్తున్నారు..నేడు చిన్నమ్మాయి ఫీజు కోసం 15 వేల రూపాయలు అందజేశారు.. దీంతో విద్యార్థులు ఎమ్మెల్యే గారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.. మరో విద్యార్థిని ప్రత్యూషకు తల్లి లేకపోవడంతో చదువు కోవడం కోసం జ్ఞానభారతి స్కూల్ నందు సీటుతో పాటు హాస్టల్ వసతి కూడా ఉచితంగా కల్పించి అండగా నిలిచారు..

# తిరుమలలో నిండు కుండలా జలాశయాలు

## - పాపవినాశనం డ్యామ్ వద్ద టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడుప్రత్యేక పూజలు





**అంకుశం న్యూస్ తిరుమల అక్టోబర్ 26:** గత కొన్ని రోజులుగా తిరుమలలో కురిసిన వర్షాలతో జలాశయాలు నిండు కుండను తలపిస్తున్నాయి. నీటి నిల్వలు పూర్తిస్థాయికి చేరుకోవడంతో పాపవినాశనం డ్యామ్ వద్ద ఆదివారం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి గంగ హారతి సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తిరుమలలోని జలాశయాలు 95 శాతం నిండిపోవడం శుభ పరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు. పాపవినాశనం, గోగర్భం డ్యామ్ లు పూర్తిగా నిండిపోవడంతో గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. భక్తుల అవసరం కోసం తిరుమలలో ప్రతిరోజూ 50 లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతుండగా తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ నుండి 25 లక్షల గ్యాలన్లు, తిరుమలలోని డ్యామ్ ల నుండి 25 లక్షల గ్యాలెన్ల నీటిని వినియోగిస్తున్నామన్నారు. తిరుమలలో 250 రోజుల నీటి అవసరాలకు సరిపడే నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. డ్యామ్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీటి అవసరాలను సక్రమంగా నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ శాఖను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అదేవిధంగా టీటీడీ చరిత్రలో రికార్డుస్థాయిలో మొదటిసారి ఈ ఏడాది భారీ విరాళాలు వచ్చాయని తెలిపారు. గడిచిన 11 నెలల కాలంలో టీటీడీ ట్రస్టులకు రూ.918 కోట్లు విరాళాలు అందినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ సత్య నారాయణ, ఈఈ లు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, సుధాకర్, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించే వరకు కృషి....

-. మంత్రి సత్యకుమార్ యాదవ్
- ధర్మవరం విద్యార్థులకు ఉచిత బ్యాంకింగ్ కోచింగ్ - 12 మంది ఎంపిక



**అంకుశం న్యూస్ ధర్మవరం, అక్టోబర్ 26:** ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించేలా కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. గత నెల 16వ తేదీన సంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ సహకారంతో ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ అర్హత పరీక్ష నిర్వహించబడింది. ఈ పరీక్షకు 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో ప్రతిభా ఆధారంగా 12 మంది విద్యార్థులు ఎంపిక అయ్యి, బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌లో ఉచితంగా శిక్షణ పొందే అవకాశం కల్పించబడింది. శనివారం ఎంపికైన విద్యార్థులకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %-% ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యం ఉండాలి. ఉద్యోగం సాధించేంతవరకు విశ్రమించకూడదు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో చదివిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఉద్యోగాలలో స్థిరపడేలా అన్ని విధాల సహాయం చేస్తాం. విద్యార్థుల కలలు నిజమయ్యే వరకు ప్రభుత్వం అండగా ఉంటుంది, అని అన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో సంస్కృతి సేవా సంస్థ చేస్తున్న సేవలను మంత్రి సత్యకుమార్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసరెడ్డి, గురు రాఘవేంద్ర కోచింగ్ సెంటర్ శ్రయవేల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల వారు సేవా దృక్పథంతో ఉండాలి

- సిమ్స్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- సహచర ఎమ్మెల్యేలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న సునీత







**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 26:** ప్రైవేటు ఆసుపత్రుల వారు కేవలం వ్యాపార దృక్పథంతో మాత్రమే కాకుండా సేవాభావం కూడా ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని సిండికేట్ నగర్ లో నూతనంగా నిర్మించిన సిమ్స్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. సహచర ఎమ్మెల్యేలు ఇతర ప్రముఖులతో కలిసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను, ల్యాబ్ లు, ఆపరేషన్ థియేటర్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో అత్యాధునిక వైద్యంతో కూడిన ఆసుపత్రులు రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎలాంటి పెద్ద జబ్బులు వచ్చినా బెంగళూరు, హైదరాబాద్ వెళ్లే వారని.. అలాంటి అవసరాన్ని తగ్గించే విధంగా ఆసుపత్రులు రావాల్సిన అవసరం ఉందన్నారు. అయితే అన్ని వర్గాలకు వైద్యం అందించే విధంగా ఆసుపత్రులు ఉండాలన్నారు. కొన్ని సార్లు మానవత్వంతో కూడా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. సిమ్స్ ఆసుపత్రి వారు కూడా అలానే ఉంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు..

# రాజమహేంద్రవరం ది రెడ్డిస్ కన్వెన్షన్ హాల్ లో ది రెడ్డిస్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక సమారాధన లో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 26:** ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ..ముఖ్యంగా గతం నుంచి కూడా తెలుగుదేశం పార్టీ ఉన్న 45 సంవత్సరాలుగా శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు మా తండ్రి ఒక్కరే శాసనసభ్యులుగా ఉండేవారు కాంగ్రెస్ హయాంలో కానీ ,వైఎస్ఆర్సిపి హయంలో గాని కొంతమంది వచ్చిన, ఆనాడు మా తండ్రిగారు కూడా సహకారాలలో ముందుండే వారు ఏదైనా సమస్య వచ్చిందంటే తప్పనిసరిగా ముందుండే వారు అలాగే ఆయన కొన్ని సమస్యలు ఎదుర్కొన్నారు. దురదృష్టం ఏంటంటే ఆయనకు పార్టీలో రెడ్డి మద్దతుదారుడుగా ఆయనకు ముద్ర పడటం, ఉపయోగించుకున్న వ్యక్తులు సమయం వచ్చినప్పుడు చాటేసిన పరిస్థితులను కూడా వారు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ కూడా ఆయన శాసనసభ్యుడిగా ఉన్నంతకాలం ఇటు రావులపాలెం గాని ,రాజమండ్రి గాని ,కాకినాడ గాని ,ఆచంట ప్రాంతం గాని ఎవరు కార్యక్రమానికి ఆయన వచ్చిన ఆయన చూపించిన చొరవకి గొల్లలమామిడాడ కృతజ్ఞత చూపించింది. 2014 ఎన్నికలలో మొట్టమొదటిసారిగా నేను పోటీ చేసినప్పుడు ఆయన గొల్లల మామిడాడ లో ఇంటింటికి తిరిగితే ఎప్పుడూ లేనివిధంగా అక్కడ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన నాకు అధిక మెజార్టీ ఓటులను గెలుచుకోవడం జరిగింది.తరువాత కూడా నేను 2014 -19 మధ్య కాలంలో స్వతంత్రం వచ్చిన తర్వాత గొల్లల మామిడాడ లో ఎప్పుడూ జరగని అభివృద్ధి చేయడం జరిగింది. 2019 ఎన్నికలలో నేను ఓడిపోయినప్పటికీ కూడా మిగిలిన గ్రామాలతో పోలిస్తే గొల్లల మామిడాడలో అత్యధికంగా నాకు ఓట్లు రావడం జరిగింది .మొన్న ఎన్నికల్లో కూడా సహకరించారు కానీ దురదృష్టం ఏమిటంటే అనేక ప్రాంతాలలో ఉన్న వారి కోసం మూలారెడ్డి గారితో తిరిగి వాళ్ల అభివృద్ధికి మూలారెడ్డి కారకులైన కనీసం వారు మరణించిన తర్వాత సానుభూతి తెలపడానికి కూడా రాని వ్యక్తులు కూడా ఉన్నారు.దయుంచి అందరినీ నేను కోరేది ఏంటంటే ప్రతి ఒక్కరూ కూడా మనకి ఎవరైతే సహాయపడ్డారో వారికి కృతజ్ఞతగా ఉండాల్సిన బాధ్యత మనందరిదీ. ఇది కులానికి సంబంధించినది కాదు,మతానికి సంబంధించినది కాదు ఇది మనకు భారతీయ సంస్కృతి. అనేక విషయాలు పెద్దలు సాంప్రదాయాలుగా చెప్పారు అన్నిటికంట ముఖ్యమైనది కృతజ్ఞత ఆ విధంగా మనం అందరం ఉండి ,ఇవాళ సమాజం మనం అందరి ఉన్నతకి కారణం అయ్యింది. సమాజం లేకపోతే మనం లేము, అదేవిధంగా ప్రకృతి లేకపోతే మనం లేము ప్రకృతిని కాపాడటంలో,సమాజానికి సహాయపడటంలో ఆ భగవంతునికి కృతజ్ఞతలు తెలియజేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. రెడ్డీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య సదుపాయాలను అందించే దిశగా కృషి చేస్తున్నారు ఆ విధమైన సామాజిక సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని సామాజిక సేవ ద్వారా ఎక్కడైతే సమస్య వచ్చిందో ఆ సమస్య కులమతాలకు అతీతంగా ఆ సమస్యను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయడంలో ముందుండాలని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు.

# పురపాలికలకు నిధుల వరద

**ఖమ్మం :** రాష్ట్రంలోని పట్టణాలు, నగరాల రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. నిధుల లేమితో స్తంభించిన అభివృద్ధికి తిరిగి ఊపందుకునేలా ప్రత్యేక నిధులను మంజూరు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన ప్రకటనకు అనుగుణం గా తక్షణమే నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నగరాలు, పట్టణాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయగా, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిసింది. ఈమేరకు రెండు నెలల క్రితమే ప్రభుత్వం ప్రతిపాదనలు స్వీకరించగా వాటికి మరికొంత మొత్తాన్ని కలిపి నిధులు కేటాయించేలా ప్రభుత్వం సీడీఏఎంకు సూచించినట్లు సమాచారం.

**కేఎంసీకి రూ.50 కోట్లు**

ఖమ్మం నగర పాలక సంస్థ నుంచి రూ.40 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలను అధికారులు పంపించారు. కానీ రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లకు ఒకే రకంగా నిధులు ఇవ్వాలనే ప్రభుత్వ సూచనలతో కేఎంసీకి రూ.50 కోట్లు కేటాయించినటుల్ సమాచారం. ఈ నిధులతో కార్పొరేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న డ్రెయినేజీలు, రోడ్లు, కూడళ్ల సుందరీకరణ వంటి పనులు చేపడుతారు.